50 ఏళ్ల తర్వాత మధిరకు మంత్రి పదవి

నాడు సిద్ధారెడ్డి.. నేడు భట్టివిక్రమార్క


## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సింధు ఉటుకూరి, వయస్సు :** 28సం॥లు, భర్త : వేణుగోపాల్, వృత్తి : గృహిణి, **నివాసం :** ఇ.నెం. 6-4-134, వేణుగోపాల్ నగర్, ఖానాపురం హవేలీ, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్ రఘునాథపాలెం మండల పరిషత్ కోయచలక గ్రామపంచాయితీ పరిధిలోని కోయచలక గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన సర్వే నెంబర్లు 183, 184 గా గల భూమిలో చేసిన ప్లాట్ల మింజుమలే ప్లాటు నెంబరు : 74, **డాక్యుమెంట్ నెంబర్ : 2311/2023,** విస్తీర్ణము : 133-33 లు ఇందుకు సరియగు 111-47లు అట్టి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : ప్లాటు నెంబరు : 75, **పడమర :** 30 అడుగుల వెడల్పు గల ప్రతిపాదిత రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెంబరు :73, **దక్షిణము** : ప్లాటు నెంబరు : 74/1.

**దండా సుధాకర్‌రావు**

అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809



# మధిరను వరించిన డిప్యూటీ సీఎం




మధిర, డిసెంబర్ 7: మధిర నియోజకవర్గం ఏర్పడిన తర్వాత నాడు సిద్ధారెడ్డి, నేడు భట్టివిక్రమార్కకు క్యాబినెట్‌లో మంత్రి పదవులు వరించాయి. 1964లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండోసారి శాసనమండలికి ఎన్నికైన తర్వాత నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో 1967లో మధిర ఎమ్మెల్యే శీలం సిద్ధారెడ్డికి నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. 1970లో మూడోసారి శాసనమండలికి ఎన్నికై నాటి ముఖ్యమంత్రి పీవీ.నరసింహారావు మంత్రివర్గంలో 1972లో నీటిపారుదల శాఖ మంత్రిగా రెండోసారి పనిచేశారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కట్టా వెంకటనర్సయ్య సీఎంగా, కొండబాల కోటేశ్వరరావు ఎమ్మెల్యేలుగా గెలిచారు. 2009లో మధిర స్థానం ఎస్సీ రిజర్వుడ్ కావడంతో మధిర కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన మల్లు భట్టి విక్రమార్క 2009 నుంచి 2023 వరకు వరుసగా జరిగిన నాలుగు శాసనసభ ఎన్నికల్లో గెలుపొందారు. 2007 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి సభ్యుడిగా భట్టి కొనసాగారు. 2009లో రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో చీఫ్ విప్‌గా నియమించారు. 2011న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికై 2014 వరకు ఆయన కొనసాగారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర నుంచి ప్రాతినిధ్యం వహించిన భట్టికి మంత్రి పదవితో అరుదైన గౌరవం లభించింది. రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్కకు కేటాయించారు. మధిర నియోజకవర్గానికి 50 ఏళ్ల తర్వాత మళ్లీ మధిరకు మంత్రివర్గంలో చోటు దక్కింది. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# పాలేరుకు దక్కిన మరో అవకాశం

## పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మంత్రివర్గంలో చోటు




జిల్లాలోనే ప్రత్యేకతను సంతరించుకునే నియోజవకర్గం పాలేరు. ఇప్పటికే ఇక్కడ గెలిచిన సంభాని చంద్రశేఖర్, తుమ్మల నాగేశ్వరరావు, రాంరెడ్డి వెంకటరెడ్డి మంత్రులుగా పని చేశారు. నూతనంగా ఏర్పడిన రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో పాలేరు నుంచి గెలుపొందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మంత్రిగా అవకాశం దక్కింది. దీంతో పాలేరుకు మరో సారి మంత్రి వర్గంలో అవకాశం లభించింది. 1962 నుంచి ఇప్పటి వరకు సుమారు 6 దఫాలుగా ప్రభుత్వాల్లో పాలేరు నుంచి గెలిచిన వారికి మంత్రి పదవులు దక్కడం విశేషం

కూసుమంచి, డిసెంబర్ 7: పాలేరు నియోజకవర్గంలో గెలిచిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి భారీ నీటి పారుదలశాఖ మంత్రిగా అవకాశం దక్కడంతో కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. పాలు ప్రాంతాల్లో పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కూసుమంచి, నేలకొండపల్లి, రూరల్, తిరుమలాయపాలెం మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లో నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఒక్క జిల్లాకు మూడు మంత్రి పదువులు ఇస్తారా? లేదా? అనే సందేహం వ్యక్తమైంది. అయినప్పటికీ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం దక్కింది. గతంలో పాలేరు నుంచి గెలిచిన సంభాని చంద్రశేఖర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో సాంఘీక సంక్షేమశాఖ, దేవాదాయశాఖ మంత్రిగా పని చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో పాలేరు నుంచి గెలిచిన రాంరెడ్డి వెంకటరెడ్డి, రెండు దఫాలుగా మంత్రిగా పనిచేశారు. బీఆర్ఎస్ హాయాంలో తుమ్మల నాగేశ్వరరావు ఆర్ అండ్‌బీ శాఖ మంత్రిగా పనిచేశారు. పొంగులేటి రేవంత్ రెడ్డి సీఎం జట్టులో మంత్రిగా గురువారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగిన ప్రమాణ స్వీకారంలో పొంగులేటి ప్రమాణ స్వీకారం చేశారు. తరువాత మంత్రులకు శాఖల కేటాయింపు జరిగిన క్రమంగా పొంగులేటికి భారీ నీటి పారుదలశాఖ కేటాయించారు.


## బహిరంగ హెచ్చరిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు అయిన సర్వశ్రీ (1) బొడ్డుల సుమన్ కుమార్, తండ్రి: కీ.శే. బొడ్డుల వెంకటేశ్వర్లు, వయస్సు: 43 సం.లు, వృత్తి: కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నివాసం: # 1769, Wildwood Terrace Trail, TEGA CAY SC (South Carolina State), USA (2) సులక్షణ బొడ్డుల @ చిమ్మని సులక్షణ, భర్త: చిమ్మని రమేష్, తండ్రి: కీ.శే. వెంకటేశ్వర్లు, వయస్సు: 41 సం.లు, వృత్తి: కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నివాసం: #201, Chapel Hill Dr. Prosper, TX (Texas) USA, మరియు (3) బొడ్డుల వినయ్ కుమార్, తండ్రి: కీ.శే. బొడ్డుల వెంకటేశ్వర్లు, వయస్సు: 38 సం.లు, వృత్తి: కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నివాసం: # 4830, Sabino Bend, Cumming, Georgia State, USA, గారలు స్థానిక బూడిదగడ్డ బస్తీ ప్రాంతలలో గల సర్వే నెంబర్లు: 129, 130, 131, కొత్తగూడెం గ్రామం, కొత్తగూడెం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని స్థిరాస్తి, విస్తీర్ణం: ఎ. 0-30 గుంటల భూమికి ఉమ్మడి యజమానులై ఉన్నారు.

కాగా, అట్టి పై తెలిపిన స్థిరాస్తి (క్రింద షెడ్యూలులో వివరంగా తెలుపబడినది) పై గత 11 సం॥లుగా స్థానిక కొత్తగూడెం కోర్టులో సివిల్ కేసు నడిచి ప్రస్తుతం హైద్రాబాద్‌లో గల తెలంగాణ రాష్ట్ర హై కోర్టులో కేసు అనగా CRP No. 309/2023 గా కేసు పెండింగ్‌లో ఉన్నది.

కావున అట్టి పై తెలిపిన స్థిరాస్థి పై (అనగా క్రింది షెడ్యూలు వివరంగా తెలుపబడినది) ఎవ్వరునూ ఎటువంటి క్రయ విక్రయాలు గానీ ఎటువంటి లావాదేవీలు కానీ జరుపకూడదని ఇట్టి బహిరంగ హెచ్చరిక ప్రకటన ద్వారా సమస్త జనులకు తెలియజేయడమైనది.

ఇంకనూ అట్టి పై తెలిపిన సివిల్ కేసు అనగా హై కోర్టులో పెండింగ్‌లో ఉన్న CRP No. 309/2023 కేసులో ప్రతివాది అయిన శ్రీ కనుకుంట్ల కుమారస్వామి, తండ్రి: చంద్రయ్య, వయస్సు: 55 సం.లు, వృత్తి: ఉద్యోగి, నివాసం: ఇ.నెం. 2-2-100, బూడిదగడ్డ బస్తీ, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అను అతను స్వయంగానూ మరియు వారి కుంటుంబ సభ్యుల ద్వారానూ, పై తెలిపిన హై కోర్టులో పెండింగ్‌లో గల సివిల్ కేసు విషయం తెలుపకుండ అక్రమంగా, అన్యాయంగా ఎటువంటి హక్కు లేకుండ, ఇతరులకు అమ్మజూపుతున్నట్లుగా నా క్లయింట్లకు రూఢిగా తెలియవచ్చినది. కావున అట్టి పై తెలిపిన/ క్రింద షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై ఎవ్వరునూ ఎటువంటి లావాదేవీలు, క్రయ విక్రయాలు జరుపకూడదని, ఒకవేళ జరిపిననూ అవి చెల్లనేరవని, మరియు అట్టి వారిపై నా క్లయింట్లు చట్టపరంగా తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదు రని ఇందుమూలముగా సమస్త జనులకు ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా హెచ్చరించడమైనది. కావున గమనించగలరు.

**షెడ్యూలు దాఖలా స్థిరాస్తి:** స్థానిక బూడిదగడ్డ బస్తీలో గల కొత్తగూడెం గ్రామంలోని, సర్వే నెం. 129, 130 మరియు 131 లో గల స్థిరాస్తి విస్తీర్ణం: ఎ. 0-30 గుంటలు గల భూమి, అట్టి స్థిరాస్తి భూమికి **హద్దులు: తూర్పు:** బొడ్డుల యాదగిరి గారి భూమి, **పడమర:** ఎడుపుగంటి వరప్రసాద్ గారి భూమి, **ఉత్తరం:** సిసి రోడ్డు, **దక్షిణం:** సిసి రోడ్డు.

**ఇట్టి బహిరంగ హెచ్చరిక ప్రకటన నా క్లయింట్ల కోరికపై ఇవ్వనైనది.**

సం/- **జి. కిశోర్ కుమార్,** అడ్వకేట్,

# 9-7-6, ఎల్లమ్మబజార్, వరంగల్, వరంగల్ జిల్లా. సెల్: 9951838682, 9492020832.


# గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

కూసుమంచి, డిసెంబర్ 7: గ్రామాల్లో అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ అన్నారు. కూసుమంచి మండల పరిషత్ కార్యలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో జరిగే పనులపై అంతా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. సమీక్షా సమావేశంలో వ్యవసాశాఖ అధికారి వాణి మాట్లాడుతూ.. మండలంలో 5,728 మంది రైతులకు 32.46 కోట్లు రుణ మాఫీ అయిందని తెలిపారు. పంట నష్టాలపై అంచనా వేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ సమీక్షను పాలేరు ఏఈ వెంకన్న వివరిస్తూ విద్యుత్ సమస్యపై వివరించారు. వర్షాలు పడుతున్నందున విద్యుత్ లైన్‌లు మోటర్ల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తాగునీటి సమీక్షను ఏఈ రంజిత్ రెడ్డి, వైద్యారోగ్యశాఖను డాక్టర్ కిశోర్, ఈజీఎస్ సమీక్షను ఏపీవో అప్పారావు, పంచాయతీల బిల్లులు విడుదల చేయాలని నాయకన్‌గూడెం సర్పంచ్ కాసాని సైదులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, హెచ్‌వో అపర్ణ, ఎంపీవో రామంచదర్‌రావు, ఎంఈవో బీవీ రామాచారి, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మారెడ్డి, కో-ఆప్షన్ అలీ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు యూడైస్ శిక్షణ



మాట్లాడుతున్న ఎంఈవో శ్యాంసన్

ఖమ్మం రూరల్, డిసెంబర్ 7: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులకు గురువారం యూడైస్ శిక్షణా కార్యక్రమం జరిగింది. మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణా కార్యక్రమానికి ఎంఈవో శ్యాంసన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా పాఠశాలలకు చెందిన పూర్తి డేటాను ఈ నెల 11వ తేదీలోపు పూర్తి చేసి ఎమ్మార్పీలో అందజేయాలన్నారు. ఎంపీడీవో రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలకు సంబంధించి మైక్రోలెవల్ నుంచి మాక్రో లెవల్ వరకు కాలమ్స్ పూర్తి పాఠశాలలకు సదుపాయాలు పొందాలని ఆయన సూచించారు. అనంతరం ఆర్పీగా వ్యవహరించిన డీ రామకృష్ణంరాజు డైస్‌ఫాం పూర్తిపై అవగాహన కల్పించారు. ఎంఎన్‌వో వెంకట్రావ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్పీలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

# పరీక్షల్లో మెరుగైన ప్రతిభ చాటాలి



మూడు చక్రాల బండి అందజేస్తున్న జిల్లా అధికారి

మధిర, డిసెంబర్ 7: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ప్రతిబ కనబర్చి ఎక్కువ మార్కులు సాధించాలని జిల్లా కమ్యునిటీ మొబైల్ ఆఫీసర్ రాజశేఖర్ అన్నారు. గురువారం మధిరలోని టీవీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల ప్రతిభపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న ప్రత్యేక అవసరాల గల భవితా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం అందించిన పరికరాలను అందజేసి అనంతరం ఫిజియోథెరిపీ స్పెషల్ ఎడ్యుకేషన్ శిక్షణ అందరికీ అందేలా చూడాలని ప్రత్యేక ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ఎంఈవో ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిర్చిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



ముత్యాలగూడెంలో మిర్చి తోటను పరిశీలిస్తున్న ఉద్యానవన అధికారి అపర్ణ

కూసుమంచి, డిసెంబర్ 7: తుపాన్ ప్రభావంతో మిర్చి తోటలు దెబ్బతినకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన అధికారి అపర్ణ అన్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చేగొమ్మ, ముత్యాలగూడెం, చింతల్‌తండా, కేశ్వాపురం ప్రాంతాల్లోని మిర్చి తోటలను ఆమె పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. తుపాన్‌తో పడి పోయిన మిర్చి మొక్కలను చిన్న చిన్న కర్రల సహాయంతో నిలబెట్టాలని కోరారు. మిరప తోటల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించాలని సూచించారు. ఏదైనా శిలీంద్రనాశినితో మొక్కల మొదట్లో తడపాలని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఖమ్మం రూరల్, డిసెంబర్ 07: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం సాయంత్రం రూరల్ మండలంలోని మున్నేరు బ్రిడ్జిపై చోటు చేసుకున్నది. ప్రత్యక్ష సాక్షులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరుణగిరి ప్రాంతానికి చెందిన శ్రీనివాసరావు ఖమ్మం నగరంలోని సైనిక్ వెల్ఫేర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజువారీ విధులు ముగించుకొని తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా బైపాస్ రోడ్డులోని మున్నేరు బ్రిడ్జిపై ఎదురుగా వస్తున్న జేసీబీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై వెంకటకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని ఖమ్మం మార్చురీకి తరలించారు. ఘటనపై విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

**CHANGE OF NAME**

★I, **MOHAMMED ASIF HUSSAIN** (OLD NAME), 8-1-115, GATTAIAGUDEM, PALVANCHA, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA changed my name as **MOHAMMAD ASIF HUSSAIN** (NEW NAME) S/o. MOHAMMED ABDUL PASHA. KMM

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**WANTED**

★**రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)** శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.

NT-314474

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.